# ఏం కులం?

జూహా శివకోటి

'ఇదిగో! లచ్చిలూ! ఇదేం విడ్డూరమే' అంటూ దగ్గరికొచ్చాడు కొమరయ్య! కొమరయ్యకు చదువురాదు — పొట్ట తిప్పలు — అసలాధ్యాసరానీయలేదు! మొదటి నుంచీ — అమ్మా అయ్యా ఎవరో తెలీదు — గౌరయ్య తాత— అవే ఆయన (ఈయన్ను ఊరు ఊరంతా అదే పేరుతో పిలుస్తారు?) దగ్గర పెరిగాడు ఈ గౌరయ్య తాతదో కథ.



ఈయన వయస్సులో తిరుగుబోతట మగ్గర్ని మనువాడి ఒగ్గేసాడట. ఆనాకరి కాగా దేశం మీద పడి రూపాయొస్తే పావలా తిండికి ఉంచుకొని ముప్పావలాతో ఆడ మనిషి కోసం ఎతుకులాడే వాడట. ఈయన్వ్యారం ఏడ ఎందుకు చెడిందోగాని ఈయనకి పెద్ద రోగం దాపరించింది. దాంతో ఎన్ని పైసలిచ్చి ఎంత బతిమాలి బామాలినా ఏ ఆడదీ దగ్గరకు రాలేదు. తోటి మగాళ్ళూ అసహ్యంగా అవహానంతో చూసారు. తన సంగతి తనకు అంతుబట్టినాక వడి ఊళ్ళో ఉన్న నాలుగెంళ్ళ చావిడిని అమ్మేసి ఊరి బయట శ్మశానానికి దగ్గరలో ఓ గుడిసెలాంటి దేసుకొని అందులో కాలక్షేపం చేసేవాడట. చాతనయినవాడు ఇంత వండుకొనేవాడు. కాని వాడు కడుపు నిండా నీళ్ళు తాగి తొంగోనేవాడు. ఇట్టా గడుస్తున్న కాలంలో కాలంతో పాటు జబ్బూ ముదిరింది. వేళ్ళూ గట్టా ఊడిపోసాగినయి. వాటికి కుట్టుమిషన్ సాంబడిచ్చే గుడ్డ ముక్కలతో కట్టు వేసుకునేవాడు. అట్టాంటి గౌరయ్య దగ్గర ఎడ్ని వదలిపోయిందో తల్లి. చావిడి అమ్మిన పైసలు పెట్టి మాతం ఎల్లమ్మతో కొమరయ్యను సాకాడు గౌరయ్య తాతా. తాతపోయిన వాడు ఎల్లమ్మ కొమరయ్యతో తలకొరివి పెట్టించి ఋణం తీర్పించింది. కొమరయ్య తాత ఆపిన మాత్రం దాయాదులమని కొందరొచ్చి కొట్టుకొని వచ్చి మరీ ఏం చేసుకున్నారు అప్పటికి ఆరేళ్ళ కొమరయ్య దాతి కాడ బొగ్గు లెగదాయడానికీ తిత్తి ఊరడానికీ వడ్లబత్తుడు భద్రయ్య దగ్గరకు నాడు అయితే ఏడాది అరగక ముందే బత్తుడు మరో ఊరు మారాల్సి వచ్చింది.

నాతో వస్తావట్రా అన్నాడు బత్తుడు ఇంకులు గేరేముందు.

'నాకెంకెవరున్నారయ్యా' అన్నాడు కొమరయ్య కంళ్ళలో నీరు నిండుతుండగా.

'అట్లాగే లేరా' అని దగ్గరకు తీసుకొన్నాడు బత్తుడు ఆప్యాయంగా.

* * *

అది మొదలు భద్రయ్య కొమరయ్యకు 'అయ్యా, అమ్మా' అయి దగ్గరుండి చేసుకున్నాడు. దాతి పనిలో నిష్ణాతుడయ్యాడు. ఈడికి వయస్సు వచ్చేసరికి భద్రయ్యకు వయస్సు మీద పడి ఓ కాలూ చెయ్యి పడిపోయింది. సాకిన ఋణం సజావుగానే తీర్చుకున్నాడు కొమరయ్య.

అయితే భద్రయ్య అట్టే కాలం మంచం మీయ లేదు. జబ్బు వచ్చింది. అంటూడగానే అది ముదిరిపోయింది. చెయ్యి కాలూ పడిపోవడంతో ఆగక నోటికి వచ్చింది. దాంతో నాలుక పీక్కపోయు

దారకం పోక ఊపిరి సరిగ్గా ఆడక ఎంత తిప్పలు పడి వైద్యం చేయించినా జీవుడు ఆగినవి — కట్టే వొదిలేసాడు.

దిన వారాలకు భద్రయ్యకున్న ఒక్క బిడ్డా అల్లుడు వచ్చారు. క్రతువు పూర్తయ్యాక ఉన్న ఇల్లు అమ్ముకొని పోతం. నువ్వు మరో దోవ చూసుకోమ న్నారు కొమరయ్యను.

'అట్లాగే' ఇది మీ అయ్యది. నువ్వమ్ముకొని వెళ్ళు కానీ అమ్మడూ నువ్వు నీ మగడితో నీ మనన నువ్వు నా కన్న తండ్రి అని అంటున్నోడ్ని వదిలేస్తే ఆరేళ్ళ మంచి కల్లోగంటో తాగి కాచుకున్నను. నాకు మీ అయ్య కన్న తండ్రి కాదు. దగ్గరికి తీసినోడు అంటే ఆ అభిమానంతోనే నా ఆరేళ్ళ కష్టాన్ని జబ్బు తగ్గుతందేమోనని ధారపోసిన కన్న బిడ్డవు నువ్వు గన్వయితే ఇయ్యలేదు గదా కనీసం 'ఏంది?' అని అడగను కూడా లేదు అయినా నువ్వు కన్న బిడ్డవు ఇవ్వాళ్ళ అందుకే దానిని కూడా అమ్మేసుకొని పోతున్నావు. నన్ను కన్నోళ్ళెవరో తెలిస్తే నిజంగా అళ్ళని చంపి నేనుచచ్చిపోదామనిపిస్తుంది! ఎందుకో తెలుసా! నేను మళ్ళీ ఎవడి దగ్గరికెళ్ళినా అరువు పాముల్లాంటోడ్నే గదా. రక్త సంబంధంలేంది 'నా' అని అనుకునే వాంళ్ళు లేర్లు గదా అంటూ బయటకొచ్చాడు. అమ్మడు 'కొమరయ్య' అని పిలవబోయింది. మనసంతా ఎలాగో అయిన అమ్మడ్ని భగడు వారించాడు. అమ్మడికి జాలికల్గితే అమ్మకంలో వచ్చే పైసలు కొమరయ్యకు కొన్ని వెళ్తాయేమోనని భర్త గమక ఆగింది.

అదే రోజు ఊరు వదిలేద్దామనుకుంటుండగా పెద్ద కాపురాయుడు ఎదురుపడి ఇంటికి తీసుకెళ్ళి ఆ వేళ్ళకింత అన్నం పెట్టి, 'కొమరయ్య' నువ్విక్కడే ఉంటున్నవు. మా అరకాలు చేస్తున్నవు అన్నాడు. వాంళ్ళు దానిని అమ్ముకొని పోతున్నారు రాయుడు గారూ! అని కంళ్ళు తుడుచుకున్నాడు కొమరయ్య

'నేనే కొంటున్న దానిని! నీకిచ్చేస్త ఇక మంచి నీ ఊరు, ఇదే ఇక మాటాడకు' అన్నాడు రాయుడి మాటల్లో కఠినత ఉన్నా మనస్సులో వెన్న ఉందని అప్పుడే అర్థమైంది.

* * * *

'అరేయ్ కొమరయ్యా బ్రహ్మచారీ బెండకాయ ముదరకూడదంటారు మనోళ్ళు అన్నాడు రాయా దొకనాడు. దానికాడ ఒంటరిగా కనిపించినపుడు.

"రాయుడుగారూ! ఏదో మీ దయ వల్ల బాగానే ఉన్న. ఇప్పుడిప్పుడే ఇది నా ఊరే" అనే భావన గట్టిగానే కల్గుతుంది. కాకపోతే పెంళ్ళాడాలని ఆరు నెలల మంచీ కోరికగా కూడా ఉంది కానీ

ఊ చెప్పరా! ఎందట అనుమానం?' అన్నాడు రాయుడు.

నాకే కులపోళ్ళు పిల్లనిస్తారో! అసలు నేనెవర్ని అడగాలో అంతుచిక్కక ఇది కాని పని అనుకొని అసలు పెంళ్ళిమాటే ఒగ్గేసి ఊర్కున్న అన్నాడు.

### కిక్

విలేఖరి: "షాట్ పూర్తి అయినా, ఆ హీరో ఆగకుండా అందర్నీ అలా తిడుతున్నాడేమిటి?"

సెట్‌లో ఒకరు: "నిన్న ఇదే సీన్‌లో రంగు నీళ్ళు తాగిస్తే బాగా చెయ్యలేదట! సహజ త్వం కోసం ఇవాళ ఖరీదైన ఫారిన్ బ్రాందీ తాగించారు. దాంతో కిక్ ఎక్కువైంది!"

— యు. చిట్టిబాబు( గోదా వరిఖని)

రాయుడికి గూడా కొమరయ్య అంతరంగంలోకి పశ్నకు సమాధానం అంత త్వరగా దొరక లేదు పైగా' ఆడన్నదీ నిజమే 'పిల్ల సన్నాసి అందుకే అట్టాగున్నాడు' అనుకొని 'మరి దానికి పరిష్కారం లేదా?' అనుకొని ఆలోచనల్లో పడిపోయాడు.

అసలు కులమంటే ఏమిటి? అన్న ప్రశ్న మొలచింది మొదట.

'మనిషి చేస్తున్న క్రతువును బట్టి ఏర్పడ్డ విభాగాలే కులాలుగా మారినయి' అని సమాధానం వచ్చింది. మరయితే కొమరయ్య దాని పని అద్భుతంగా చేస్తాడు గదా! వాంళ్ళ కులంలోని పిల్లనుగానీ ఇవ్వరా? అనిపించింది. ఈ అనిపించ డంతో ఆగక నల్గురయిదురును కదిపి చూసాడు.

ఒకాయనేమో అయ్యో ఈ రాయుడుగారూ బలహీనుడి చేతిలో నా బిడ్డను పెట్టేంత సంస్కార వాదిని నేను కాదు. అయినా ఇలాంటిది అడిగేందుకు నేనే దొరికానా? అని కోపంగా వెళ్ళిపోయాడు. మరొకతను నవ్వి రాయుడికి వినయంగా నమస్కరించి.

'మీరన్నది చాలా మంచి మాట అక్షర లక్షలివ్వవచ్చు. నాకూ అలాంటి అవగాహనే ఉంది. కానీ నా బిడ్డకు సంబంధం నిశ్చయమైంది. ఓ నెల ముందు గానీ మరీ అభిప్రాయం తెలిపి ఉంటే బంగారంలా ఉండేది' అని వెళ్ళిపోయాడు. మూడో అతను మాత్రం తోక తొక్కిన తాచులా లేచి "నీ బిడ్డకు నా కొడుక్కు ఇవ్వు నేను నా బిడ్డను కొమరయ్యకు ఇస్తాను. మీరు మరో విధంగా అనుకోవద్దు మాట మాటే" అని ఛీత్కారంగా చూస్తు వెళ్ళిపోయాడట.

మరొకడు మాత్రం 'కుల భ్రష్టత్వం ఇవ్వాళ్టి ఆదర్శం' అని మీకనిపించడంలో ఔచిత్యం ఉందేమో నాకు తెలీదు. నేను మాత్రం కుల భ్రష్టుణ్ణి కాలేను. కాను. అసలింతెందుకు నువ్వుల్ని నువ్వుల్నీ వేధించకపోతే ఎవతెనో ఒకదాన్ని చేసుకొని పెంళ్ళి అయిందనిపిస్తే పోతుంది గదా. అప్పుడు ఇద్దరి కులాలనూ అడిగేందుకు అవకాశముండదు 'ఏమంటారు' అని వెళ్ళి పోయాడట. ఇలా విన్నాక రాయుడికి అసలేం చేయాలో తోచలేదు.

* * * *

రాయుడుగారూ: నను పెంళ్ళాడాను. దీని పేరు లక్ష్మి నువ్వుల్ని ఆశీర్వదించండి అంటూ వచ్చాడొకనాడు కొమరయ్య.

ఆశ్చర్యపోయాడు రాయుడు లక్ష్మి వైపు చూసాడు. పిల్ల చూపులకు బాగానే ఉంది. దగ్గరకి వచ్చి మనసారా ఆశీర్వదించాడు. ఇక నీదెక్కడికీ పోదు అనుకున్నాడు ఆ తరువాత కాకపోతే ఈ పిల్లకులమేంటో? అన్నది అంటుపట్టలేదు. లక్ష్మి చదువుకున్న పిల్ల. కొమరయ్యకు, ఆ పిల్ల నన్నిక అక్షరాలు నేర్పింది. రాయుడి చలవతో చిన్న పిల్లలకు బడెట్టింది. అంతా సజావుగానే నడుస్తున్న రోజు లలో 'క వ్యక్తి రాయుడి గారింటికొచ్చి 'అయ్యా నా భార్య ఇక్కడ పిల్లల బడి నడుపుతుందని తెల్సి వచ్చాను' అన్నాడు.

'పేరు' అడిగాడు రాయుడు 'లక్ష్మి' అన్నాడు. "నిన్నెందుకు వదిలేసి వచ్చింది?" అసలు నువ్వు ఆవిడ భర్తవేనా?" అడిగాడు రాయుడు రగిలిపోతూ

'అవునన్నట్లు' గా తల ఉపాడు.

'అయితే నా వెంటరా!' అన కొమరయ్య ఇంటి దాకా నడచాడు. రాయుడెంట గ్రామ పెద్దలున్నారు. గ్రామ దేవతలతో వచ్చిన రాయుడ్ని చూసి ఆశ్చర్యపడిన లచ్చి "ఏంది బాబూ కట్ట కట్టుకొని ఇలా వచ్చారు? అనడిగింది. ఈడెవడో తెలుసా?' అని కొత్త వ్యక్తిని చూపాడు లక్ష్మికి.

'తెలియదని తల అడ్డంగా ఊపింది. వీడు నీ భర్తనంటున్నాడు. అందుకే ఇక్కడదాకా ఇందరం రావాల్సివచ్చింది' అన్నాడు

అప్పుడన్నాడు కొమరయ్య, ఇదేం ఎద్దూరమే లచ్చులూ అని. ఇద్దూరం కాదు, ఈడు తెలీకపోయినా ఈడ్నెవరు పంపారో మాత్రం తెల్సు అంది లక్ష్మి ధైర్యంగా ముందుకొచ్చి.

"ఉన్నదున్నట్టు చెప్పు లక్ష్మి" అన్నాడు రాయుడు పెద్దల్ని కూడా వినమన్నట్టుగా చూసి

"నన్ను రామరత్నం అనే ఆవిడ పసి తనంలోనే కొనుక్కుందట. అంచేత నేనెవరో నాపుటకేమిటో ఇప్పటికీ నాకు తెలీదు. ఈవిడ చెప్పనూ లేదు. నన్ను వయస్సురాగానే వ్యాపారంలోకి దింపే ప్రయత్నం చేసింది. మొండికేసాను. పెంచిన ప్రేమ అడ్డొచ్చిందో మరేం తిరకాసుందో గానీ నన్ను మాత్రం ఎన్నడూ కాటేయ్యలేదు. ఒకనాడు గుడికాడ కొమరయ్య కనపడ్డాడు. ఈయన సాదుక్కొడికి చెపుతుంటే విన్నాను. తెల్లావారి వచ్చాను. గుడి దగ్గర కనిపించాడు. నా సంగతి సూటిగా చెప్పాను. 'సరే' నన్నాడు. పెళ్ళి చేసుకొని ఇక్కడి కొచ్చాం! ఆ కడుపు మంటకు, ఆవిడ వీణ్ణి ఇలా పంపి ఉంటుంది" అని అంతే కదూ? అంటూ వ్యక్తిని చూసి తబ్బిబ్బయ్యాడతను. ఎమూకలేరేసాడు జనం

మళ్ళీ ఎవ్వడు ఆ పిల్లవైపు కన్నెత్తి చూడలేదు.

నీ కులమేందని అడగనూ లేదు.

☆